తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రబెల్లిలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు రావు కార్తిక్ రావు మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. – మియాపూర్, నవంబర్ 11

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 10: కూకట్‌పల్లి విద్యుత్ డివిజన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతందని ఏఈ చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంగీత్‌నగర్, దయార్‌గూడ, రావుస్ పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

### ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు

బాలానగర్: కళింగ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ వెనుక భాగం, ఆర్ఆర్ టౌన్‌షిప్, వల్లబ్‌నగర్ ఈద్గా, నాగిరెడ్డి కాలనీ, బాలాజీ ఎన్‌క్లేవ్, కళింగ ఎన్‌క్లేవ్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొనారు.

### మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు..

ప్లెస్సీ లైన్స్ ఫీడర్ పరిధిలోని ఆరార్‌నగర్ మెయిన్‌రోడ్డు 1 నుంచి 10 వరకు, చెక్‌పోస్ట్, విద్యుత్‌శాఖ కార్యాలయం, హోండా షోరూం, శ్రీసాయి ఎన్‌క్లేవ్, శారద ఆగ్రో, అర్మోర్ భవన్, ఎంబీఎన్ ఎస్టేట్, నందమూరినగర్, మెట్రో స్టేషన్, సాయి బాబా టెంపుల్, ఎంఎంఆర్ గార్డెన్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

### 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు..

కుత్బుల్లాపూర్: 11కేవీ జయరాం నగర్ ఫీడర్ పరిధిలో జయరాంనగర్, చర్మాస్ ఇండస్ట్రీ ఏరియా, రుక్మిణీ ఎస్టేట్, జేకేనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ జ్ఞానేశ్వర్ తెలిపారు.

11కేవీ కుత్బుల్లాపూర్ ఫీడర్ పరిధిలో కుత్బుల్లాపూర్ విలేజ్, బీరప్పనగర్, మంజీర అపార్ట్‌మెంట్, కృష్ణకుంజుహోమ్, వీరస్వామినగర్, వెంకటేశ్వరనగర్, విమానపురి కాలనీ ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవీందర్‌రెడ్డి తెలిపారు.

### 11 నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు..

11కేవీ ఏపీఐఐసీ కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని.. వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని ఏఈ ప్రసూన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 11: దేవుడిగుడిలో ప్రదక్షిణలు చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని ఓ ప్రైవేట్ హాస్టల్ కానంపల్లి విష్ణువర్ధన్ (31) నివసిస్తూ... ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. సోమవారం ఉదయం సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లి.. గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా.. విష్ణువర్ధన్ కుప్పకూలిపోయాడు. ఆలయంలో ఉన్న వ్యక్తులు గమనించి.. అపస్మారక స్థితికి చేరుకున్న అతడిని వైద్యశాలకు తరలించారు. అప్పటికే అతడు గుండెపోటుతో మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మురుగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

మియాపూర్, నవంబర్ 11: వివేకానందనగర్ డివిజన్‌లో మురుగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి తెలిపారు. సమస్యను పరిష్కరించాలని జలమండలి జీఎం ప్రభాకర్ రావుకు వినతిపత్రం అందజేశారు. మాధవరం రంగారావు ఉన్నారు.

క్యాంపు ఆఫీస్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి శివాలయంలో కార్తికమాసం పూజలో ఎమ్మెల్యే కృష్ణారావు దంపతులు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 11: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం క్యాంపు ఆఫీస్‌లో నియోజకవర్గానికి చెందన 27మంది లబ్ధిదారులకు.. రూ.9.45 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆనారోగ్యంతో వైద్యశాలలో చేరని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

### శివుడి అనుగ్రహంతో.. ప్రజలంతా చల్లగా ఉండాలి

శివుడి అనుగ్రహంతో ప్రజలందరూ చల్లగా ఉండాలని పూజలు చేసినట్లు ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. కార్తిక సోమవారం సందర్భంగా కూకట్‌పల్లిలోని శివాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పవిత్రమైన కార్తికమాసంలో శివారాధన చేస్తే ఎంతో పుణ్యఫలం వస్తుందన్నారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న సీపీఎం నేతలతో వాగ్వివాదానికి దిగిన గాజులరామారం డీసీ మల్లారెడ్డి

## ప్రజావాణిలో అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు

**- సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్**

దుండిగల్, నవంబర్ 11: ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు అప్పగిస్తున్న వినతులపై గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి దురుసుగా మాట్లాడుతున్నారని సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆరోపించారు. ముఖ్యంగా షాపూర్‌నగర్‌కు చెందిన పలువురు దివ్యాంగుల సమస్యలపై రెండు సంవత్సరాల నుంచి డీసీకి ప్రతిసోమవారం నిర్వహించే ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేస్తున్నప్పటికీ అధికారుల నుంచి ఎటువంటి సానుకూలత కనిపించడం లేదన్నారు. పైగా వాటిపై ప్రశ్నిస్తే రెండేండ్ల నుంచి ఎటువంటి పెన్షన్‌లు మంజూరు కాలేదని, పెన్షన్ల సమస్య ఏదైనా ఉంటే కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లాలని గద్దిస్తున్నారన్నారు. గతంలో రోడ్ల కబ్జాల మీద ఇచ్చినటువంటి దరఖాస్తుల గురించి మాట్లాడితే ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుకు సంబందించిన రశీదు తీసుకొనివచ్చి మాట్లాడండి అని సమాదానం చెబుతూ ఇక ఇక్కడి నుంచి వెళ్లాలని సిబ్బందితో వీళ్లని బయటికి పంపిచండని చెప్పడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు ఏదైనా సమస్య మీద సర్కిల్ కార్యాలయానికి వస్తే సరైన సమాధానం చెప్పి పరిష్కారం కొరకు ప్రయత్నం చేసే వాళ్లని, కానీ ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు తాము సమస్యలపై నిలదీస్తే పోలీసు వాళ్లను పిలుస్తాం, కేసులు పెడతామని చెప్పి బెదిరిస్తున్నారని వాపోయ్యారు. సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజలు సమస్యల మీద వెళితే సమాధానం చెప్పకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని, షాపూర్‌నగర్ ప్రాంతంలో ఇంటి ట్యాక్స్‌ల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని, 60 గజాల స్థలం ఒకే స్లాబ్ ఉన్న వాళ్లకు వేళల్లో టాక్స్ నోటీసులు ఇస్తున్నారని, క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం ట్యాక్స్‌లు చెల్లిస్తున్నప్పటికీ ఏరియర్స్ పేరిట నోటీసులు పంపిస్తున్నారని పేర్కొన్నారు. సర్కిల్ డీసీతో పాటు ఆయా విభాగాలకు చెందిన అధికారుల వ్యవహార శైలిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజావాణిలో ఇచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని లేనిపక్షంలో సర్కిల్ పరిధిలో ఉన్న ప్రజలను సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, రావుల స్వాతి, కృష్ణ, యాదవరెడ్డి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి జోన్ ప్రజావాణిలో.. 40 ఫిర్యాదులు..

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్ ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న జడ్సీ అపూర్వచౌహాన్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 11: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 40 ఫిర్యాదులు వచ్చినట్లు జడ్సీ అపూర్వచౌహాన్ తెలిపారు. సోమవారం జోన్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజావాణిలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 25 ఫిర్యాదులు, ఇంజినీరింగ్ విభాగానికి 15 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి... సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, సీపీ గణపతి, ఆయా విభాగాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

### ప్రజావాణిలో పలు సమస్యలపై ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, నవంబర్ 11: కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయా డివిజన్ల నుంచి పలువురు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో 14, గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో 12 సమస్యలపై ఫిర్యాదులు అందిన్నట్లు జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహ తెలిపారు.

## దీన్‌దయాళ్‌నగర్ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్ పండాల

బాలానగర్, నవంబర్ 10: దీన్‌దయాళ్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ డీఈతో కలిసి దీన్‌దయాళ్‌నగర్‌లో పర్యటించి మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. గతంలో రూ.25లక్షల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరలో చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బస్తీలో 32 సబ్ లైన్లు సీసీరోడ్డు పనులు పెడింగ్‌లో ఉన్నందున వెంటనే వాటికి అంచనాలు తయారు చేయాలని సూచించారు. బస్తీ అధ్యక్షుడు మహేందర్, సీనియర్ నాయకులు సతీశ్, హరి ప్రసాద్, సాయిలు యాదవ్, బస్వరాజ్, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా సమస్యలు పరిష్కారం: కార్పొరేటర్ శ్రీకాంత్

మాదాపూర్, నవంబర్ 11: కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ వెస్ట్ సిటీ కాలనీవాసులు పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సోమవారం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానన్నారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులను, త్వరితగతిన పూర్తి చేస్తానన్నారు. మంచి నీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు.

## జగద్గిరిగుట్టలో ఘనంగా సదర్

జగద్గిరిగుట్ట, నవంబర్ 11: సాంప్రదాయ వేడుకకు సదర్ ఉత్సవాలు అద్దం పడుతాయని పలువురు నేతలు అన్నారు. అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేకే.శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో సదర్ వేడుకలు జరిగాయి. రంగులతో కూడిన పటం, దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే కూనశ్రీశైలంగౌడ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్, ఏఎస్పీ శ్రీనివాస్, బీజేపీ నేతలు మల్లారెడ్డి, పాండుయాదవ్, రవికుమార్ యాదవ్, గిరిధర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఫోరం అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, కార్పొరేటర్లు రావుల శేషగిరి, సుబ్బారావు, బీజేపీ నేతలు కుమార్‌యాదవ్, భరత సింహారెడ్డి, పున్నారెడ్డి, సినీనటి కరాటే కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశదీప వీక్షణకు పోటెత్తిన భక్తులు..

దుండిగల్, నవంబర్ 11: కార్తికమాసాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునుంచే స్వామి వారికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆకాశదీప వీక్షణకు భక్తులు పోటెత్తారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గౌతమ్‌శర్మ, ఆలయ చైర్మన్ ఏనుగుల కృష్ణారెడ్డి, ఏనుగుల నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథ ఆశ్రమంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

దుండిగల్, నవంబర్ 11: బొరంపేట్ గోశాల శారదా చంద్రమౌళీశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో కార్తికమాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరుపుతున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు నెమ్మాని రమణమూర్తి పంతులు తెలిపారు. ఈనెల 15న ఉదయం గురు ప్రార్థనతో మొదలుకొని రమాసమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అదే విధంగా ఈనెల 17న శారదా చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మృత్యుంజయ హోమం, రుద్రహోమం, ధాత్రి నారాయణస్వామి పూజ, గోపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూజలో పాల్గొనదలచిన భక్తులు సాంప్రదాయ దుస్తులను దరించాలని.. వివరాలకు 92469 91909లో సంప్రదించాలని సూచించారు.

ఆద్మాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధి వివేకానందనగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో రాము యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని అన్నదానం చేశారు. – అల్లాపూర్, నవంబర్ 11

## భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా: రవిసింగ్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 11: భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీనివాస్‌నగర్‌లో భవన నిర్మాణ పనుల్లో భాగంగా గోవా కట్టెలు కడుతుండగా దుర్గాప్రసాద్ అకస్మత్తుగా పైనుంచి కింద పడిపోయాడు. దీంతో నడుముకి బలమైన గాయాలు కాగా.. భవన నిర్మాణ కాంట్రాక్టర్ నష్టపరిహారం ఇవ్వడానికి నిరాకరించాడు. అయితే బాధితుడి బంధువులు.. కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించగా... భవన నిర్మాణ పనుల కాంట్రాక్టర్‌తో మాట్లాడి బాధితుడుడికి వైద్యశాల ఖర్చులకు రూ.30 వేలు, నష్టపరిహారం కింద రూ.70వేలు ఇప్పించారు. ఈ సందర్భంగా రవిసింగ్ మాట్లాడుతూ.. పొట్టగూటి కోసం కష్టపడి పనిచేసే కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## వర్గీకరణతోనే సామాజిక న్యాయం

కుత్బుల్లాపూర్, నవంబర్ 11: వర్గీకరణతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఎంజేఎఫ్ జాతీయ ఇన్‌చార్జి తిప్పవరపు లక్ష్మణ్‌మాదిగ స్పష్టం చేశారు. షాపూర్‌నగర్ ఏఐటీయూసీ భవన్‌లో సోమవారం ఎంజేఎఫ్ మేడ్చల్ కన్వీనర్ జోగు వెంకట్ ఆధ్వర్యంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా సదస్సు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎర్రోళ్లబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ మాట్లాడుతూ.. వర్గీకరణపై ప్రభుత్వం నాన్చుడు ధోరణి వీడాలని హితవు పలికారు. సుధీర్ఘపోరాటం, చర్చల అనంతరం సుప్రీంకోర్టు ఏబీసీడీల వర్గీకరణను రాష్ట్రాలకు అప్పగించిదన్నారు. మొదట తెలంగాణలోనే అమలు చేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు అన్యాయం, మాదిగ ఉపకులాలను మోసగిస్తూ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టేలా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఎమ్మార్పీస్‌లోని అన్ని విభాగాలూ బలోపేతం అయ్యేలా కృషిచేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ఈనెలలో మేడ్చల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేశ్, ఎంజేఎఫ్ రాష్ట్రనాయకులు సుంచు అశోక్, ముక్కర్ల లాలయ్య, కొలెపాక వెంకట్, డప్పురామస్వామి, జోగువెంకట్, ఎర్రయాకన్న, భిక్షం, నరేందర్, మనోహర్, భిక్షపతి, విజయరామారావు, శ్రావణ్, శ్రీణు, గణేశ్, ఎర్రోళ్ల కృష్ణ, పండి నరేశ్, ఆనంద్, రమేశ్, సుధాకర్, సాగర్ పాల్గొన్నారు.



మాదాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తల్లి భాగమ్మ దిశదిశ కర్మలో మాజీ మంత్రి తలసాని తలసాని శ్రీనివాస్ యాదవ్, చెవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాద్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి భాగ్యమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ. – మాదాపూర్, నవంబర్ 11

## శ్రీశైలంలో ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేక పూజలు..

శ్రీశైలంలోని భ్రమరాంబిక మలికార్జున స్వామి దేవాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. కార్తిక సోమవారం సందర్భంగా స్వామివారికి దర్శించుకుని.. ఆలయ ప్రధానద్వారం వద్ద కార్తికదీపం వెలిగించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తూముకుంట చైర్మన్ రాజేశ్వర్‌రావు, తులసీరావు, గొట్టిముక్కల భాస్కర్‌రావు, రవిరాజు, శ్రీనివాస్‌రాజులు ఉన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 11

సమగ్ర సర్వేకు ప్రజలు పూర్తిగా సహకరించాలని ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పిలుపునిచ్చారు. సర్వేలో భాగంగా సోమవారం తన నివాసంలో ఎన్యుమరేటర్లకు తన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సర్వే ద్వారా వెనుకబడిన వర్గాల సమున్నత పురోగతి కోసం ప్రభుత్వం తగు కృషి చేస్తుందని, ప్రజలు తమ వివరాలను అందించాలని కోరారు. – మియాపూర్, నవంబర్ 11

## శేరిలింగంపల్లిలో జాతీయ విద్యా దినోత్సవం

శేరిలింగంపల్లిలో జాతీయ విద్యా దినోత్సవాన్ని సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో మౌలానా ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

శేరిలింగంపల్లి, నవంబర్ 11: భారతదేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని, ఆయన దేశానికి చేసిన సేవలు ఎనలేనివని సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు రావుల కృష్ణ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. భారతదేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన గొప్ప మహనీయుడు అబ్దుల్ కలాం ఆజాద్ అన్నారు. కవి, సంపాదకుడు, స్వాతంత్ర్య సమరయోదుడిగా ఆయన విశేష సేవలందిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడిబోయిన రామస్వామియాదవ్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు అనురాధతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లోని 8వ పోలీసు పటాలం కమాండెంట్ సీ సన్నీ ఆదేశాల మేరకు సోమవారం అశ్రీ సొసైటీ అనాథ పిల్లలకు బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.రాంబాబు చేతుల మీదుగా పండ్లు, బెడ్ షీట్లు, బ్యాగ్‌లను అందజేశారు. బెటాలియన్ అధికారులు, సిబ్బందితో పాటు డీ కంపెనీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. – కొండాపూర్, నవంబర్ 11

## పారపాట్లు లేకుండా సర్వే చేయండి: పీఏసీ చైర్మన్

ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్ర సర్వేను చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందికి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ సూచించారు. సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించి తమ వివరాలను అందచేయాలని తెలిపారు. వివేకానందనగర్‌లోని తన నివాసంలో డీసీ కృష్ణయ్య సహా ఇతర అధికారులకు పీఏసీ చైర్మన్ తన వివరాలను సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల వివరాలను నమోదు చేయాలని, ప్రజలు సైతం సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు మార్గం సుగమం అవుతుందన్నారు. సిబ్బంది వివరాలు తెలిపితే సరిపోతుందని, ఎటువంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఈ సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు.

– మియాపూర్, నవంబర్ 11